నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
శుక్రవారం
25,ఏప్రిల్ 2025

# రేపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాక



**పిఠాపురం-నవభూమి** :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన అధికారికంగా ఖరారైంది. పిఠాపురం నియోజకవర్గంలో జరిగే పర్యటనలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడంతోపాటు శంకుస్థాపనలు చేయనున్నారు. వంద పడకల ఆస్పత్రి పనులు ప్రారంభించనున్నారు. రచ్చబండలో ప్రజలతో ముఖాముఖి మాట్లాడతారు.డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంనుంచి ఈనెల 25న ఉదయం 9.20 గంటలకు పిఠాపురం పాతబస్టాండు వద్దగల ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడినుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేరుకు ని అక్కడ ఉదయం 9.30గంటల నుంచి 10.15గంటల వరకూ నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడినుంచి మధ్యాహ్నం 11గంటలకు కొత్తపల్లి చేరుకుని అక్కడ టీటీడీ కల్యాణ మండపం నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహిస్తారు. అక్కడినుంచే గొల్లప్రోలు, చేబ్రోలు సీతారామస్వామి దేవస్థానాల్లోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పిఠాపురం రథాలపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాలుకు చేరుకుని అక్కడ జరిగే టైలరింగ్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభిస్తారు. అనంతరం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో యాంత్రీకరణ పథకం ద్వారా పరికరాలు, రైతులకు టార్పాలిన్లు అందజేస్తారు. మధ్యాహ్నం 12.35గంటలకు పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి చేరుకుని 100 పడకల ఆస్పత్రి అప్‌గ్రేడేషన్ పనులకు శంకుస్థాపన చేసి అక్కడనుంచే సీసీ రోడ్లను ప్రారంభిస్తారు. అనంతరం 1.15గంటలకు తిరిగి హెలికాప్టర్‌లో మంగళగిరి వెళ్తారు.

## భీమడోలు పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా పంచాయతీ దినోత్సవం వేడుకలు

**పంచాయతీ కార్యదర్శి తనూజా. నీటిసంఘం అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ దినోత్సవం వేడుకలు**



**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి** :పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పారిశుధ్య పరిరక్షణ త్రాగునీటి సరఫరా అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తూ గ్రామంలో గ్రామ సుపరిపాలన అందించడమే పంచాయతీ వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కె వి ఎల్ తనుజా అన్నారు. గురువారం ఉంగుటూరు నియోజకవర్గ భీమడోలు మండలం భీమడోలు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా భీమడోలు గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు .ముందుగా జమ్మూ అండ్ కాశ్మీర్ లోని పెహల్గాం వద్ద ఉగ్ర దాడిలో మరణించిన వారికి పంచాయతీ కార్యదర్శి తనూజ మరియు హేమ సుందర్, రఘునందన్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించి ఒక నిమిషం మౌనం వహించారు .తదుపరి కళాజాత వారితో పంచాయతీ కార్యాలయావరణలో శానిటేషన్ పై ప్రత్యేక కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు సాగు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు కే ప్రసాద్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలి





**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి** :వేసవి కాలమా! తస్మాత్ జాగ్రత్త ! గా ఉండాలని అజాగ్రత్తగా ఉంటే అధిక వేడి వలన ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని తీవ్రమైన వడదెబ్బ ప్రాణాపాయమని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవింద రావు ప్రజలకు సూచించారు స్థానిక ఆమదాల అప్పలస్వామి పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గొల్లాయిగూడెం -1 రాజీవ్ గృహ కల్ప కాలనీలో స్థానిక ప్రజలకు వడదెబ్బ జ్వరాలు పై అవగాహన కల్పిస్తూ అధిక వేడి వలన మన శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో బయటికి పోవడం వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, తీవ్రమైన వడదెబ్బ వలన శరీర ఉష్ణోగ్రత ఉష్ణోగ్రత పెరగడం, డిహైడ్రేషన్ కు గురవడం, వాంతులు అవడం, ఆయాసపడి నిరసించుపో వడం మొదలు లక్షణాలు ఉంటాయని వడదెబ్బ నుండి రక్షించుకోవాలంటే 12 గంటల్లోపు పనులు ముగించుకోవడం, మరలా నాలుగు గంటల తర్వాత పనులు చేయడం, ఎక్కువగా ద్రవపదార్థాలైన కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ద్రావణము, మంచినీరుతీసుకోవడం, లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం, తలకు తలపాగా టోపీ గొడుగు వాడడం ఎక్కువగా వడదెబ్బకు వయసులో పెద్దవారు గర్భిణిషులు చిన్నపిల్లల గురియ్యే అవకాశం ఉంది కాబట్టి వారు ప్రత్యేకమైన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు, అలాగే వేసవికాలంలో సాధారణ జ్వరాలు కూడా వచ్చే అవకాశం ఉందని మనకి ఎక్కువగా హాని చేసే మలేరియా డెంగ్యూ దోమలు మంచి నీటి నిల్వ ప్రాంతాలులో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి ఫ్రైడే డ్రైడే ఆచరించాలని ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో %ూూూ% కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆ వైద్యాధికారి డా.నవ్య హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్త లు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమడోలు పంచాయతీ పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు

**పంచాయతీ కార్యదర్శి తనుజా**





**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి** :ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలో భాగంగా భీమడోలు పంచాయతీ పరిధిలోని అన్ని త్రాగునీటి మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నీటితో నింపడం జరిగిందని భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనుజా అన్నారు. భీమడోలు పంచాయతీ పరిధిలోని పలు మంచినీడి చెరువుల గట్లపై ఉన్న పిచ్చి మొక్కలు తుక్కులను తొలగించే కార్యక్రమాన్ని గురువారం పంచాయతీ కార్యదర్శి తనుజా పరిశీలించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య పరిరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్నమాని అన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

◆ సాయి చూపించిన సేవ మార్గంలో నడుద్దాం◆ అందరినీ ప్రేమించు ...అందర్నీ సేవించు

◆ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె





**అనంత పురం ఏప్రిల్ 23 నవభూమి** :భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవ మార్గంలో మనమంతా నడుద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి లోని హిల్ హ్యూ స్టేడియంలో నిర్వహించిన సత్యసాయిబాబా 14 వ ఆరాధనోత్సవాల కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ తోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి , నాగనంద ,మనోహర్ శెట్టి నీమీష్ పాండే తదితరులు హాజరయ్యారు. స్టేడియంలో ఏర్పాటుచేసిన మహా నారాయణ సేవలో భక్తులకు అన్న ప్రసాదం చీరలు నూతన వస్త్రాలులను సాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ , హిమ వాహిని హిమ వాహిని ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు.ఈనారాయణ సేవా కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సాయి భక్తులు భారీగా తరలివచ్చారు.అక్కడికి తరలివచ్చిన భక్తులకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ , ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి సత్రంలో భక్తులకు అన్న వితరణపుట్టపర్తి ఎస్ బి ఐ రోడ్డులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో సత్యసాయి ఆరాధనోత్సవాలు సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోటా సత్యం, విద్యాసాగర్ ,నరేంద్ర ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సునీత నర్సింగ్ హోంపై చర్యలు తీసుకోండి

◆ డిప్యూటీ డిఎంహెచ్ఓ కు ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 24(నవభూమీ):** డాక్టర్ సునీత, సునీత నర్సింగ్ హోమ్ పై చట్టపరమైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిప్యూటీ డిఎంహెచ్వోకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు.డబ్బే పరమావధిగా , నిండు నిర్లక్ష్యం తో తమ బిడ్డ ప్రాణాలు పోవడానికి కారణం అయిన డాక్టర్ సునీత , సునీత నర్సింగ్ హోం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ బిడ్డను పోగొట్టుకున్న బాధితురాలి భర్త బి ప్రకాశం జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ సత్యవతి కు ఫిర్యాదు చేశారు . డి ఎం అండ్ హెచ్ వో తో మాట్లాడుతూ గర్భవతి అయిన తన భార్య ఎం ఎన్ ప్రియాంక గత తొమ్మిది నెలలుగా సునీత నర్సింగ్ హోం డాక్టర్ సునీత గారి దగ్గర వైద్య పరీక్షలు చేయించుకుంటూ , వైద్యం చెయించుకొనేదని , అయితే గత నెల ఇరవై తొమ్మిదో తారీఖున గర్భవతి గా ఉన్న ఎంన్ ప్రియాంక ఆరోగ్య పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉండటంతో ఈ విషయంలో డాక్టర్ గారిని కలవాలని సిబ్బందిని సంప్రదించగా , సిబ్బంది డాక్టర్ కు ఫోన్ చేసి విషయం చెప్పగా ఈరోజు డాక్టర్ రారు రేపు ఉదయం రావాలని చెప్పడంతో తిరిగి ఉదయం అనగా ఇరవై తారీఖున ఉదయం నర్సింగ్ హోం కు వెళ్లగా డాక్టర్ మధ్యాహ్నం వచ్చి అన్ని పరీక్షలు చేసి బేబి గర్భంలోనే చనిపోయింది అని చెప్పడం జరిగింది. తరువాత డాక్టర్ సునీత సిఫారుసుతోనే కర్నూలు అశ్వినీ హాస్పిటల్ కు పంపడం జరిగిందని , అక్కడ సిజేరియన్ ఆపరేషన్ చేసి చనిపోయిన బిడ్డను బయటకు తీయడం జరిగింది . కేవలం డాక్టర్ సునీత నిర్లక్ష్యం కారణంగా బేబీ చావుకు కారణమైన డాక్టర్ సునీత పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని బాధితురాలి భర్త మరియు ఎం ఆర్ పీ యస్ నాయకులు , కడిమెట్ల గిడ్డయ్య , ముగతి ప్రతాప్ కుమార్ , పూలచింత పెద్దయ్య లు కూడా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ వో తో మాట్లాడుతూ సంవత్సరాలుగా వైద్యురాలు గా ఉంటూ రోగులు , గర్భిణుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్ సునీత నర్సింగ్ హోం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు చేశారు .

# 27న క్యాన్సర్ వైద్యానికి చికిత్స

**అనంతపురం. ఏప్రిల్ 24 నవభూమి** :రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ రమ ఆర్య వైద్య ఫార్మసీ కోయంబొతూరు ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యం లో కాన్సర్ చికిత్స"లి కు సంబంధించిన నిరంతర వైద్య విద్యా కార్యక్రమం ను ఏప్రిల్ 27, 2025, ఆదివారం, ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు, శ్రేయాస్ గ్రాండ్, రైల్వే స్టేషన్ ఎదురుగా, అనంతపురంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి టి. హరిత, న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్ట్ కమ్ 7 అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు, అనంతపురం ముఖ్య అతిథిగా, డా. మురళీధర్ రావు, ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి,బయోటెక్నాలజీ విభాగం, ఎస్.కె. యూనివర్శిటీ, అనంతపురం గౌరవ అతిథిగా హాజరుకానున్నారు.ప్రముఖ అతిథి వక్తలు:డా. ఎం. భాస్కరరావు, మాజీ ప్రొఫెసర్ , వైస్ ప్రిన్సిపల్, సుమన అనో రెక్టల్ హాస్పిటల్, తిరుపతిడా. సోమిత్ కుమార్ సీ ఎస్ ఓ డైరెక్టర్, రీసర్చ్ ఫౌండేషన్ డా. ఎం. గోపీ కృష్ణ, ఎం డి (రసశాస్త్ర) చైర్మన్ సహ-స్థాపకులు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద రస శాస్త్రసురేష్. దాకావరపు డిబ్బి ప్రైవేట్ లిమిటెడ్డా. శంకర్ మహదేవ్, ఎం ఎస్(ఆయు) సాసా ఆయుర్వేద మెడికల్ కాలేజ్, గుత్తకల్డా. రహీమ్ సుల్తానా ప్రిన్సిపల్, పతంజలి మహర్షి న్యాచురోపతి యోగా మెడికల్ కాలేజ్, గుత్తకల్ఈ కార్యక్రమానికి వివిధ ఆయుష్ విభాగాలు, వైద్య విద్యాసంస్థలు మరియు హాస్పిటల్స్ నుండి గౌరవనీయులైన అతిథులు హాజరవుతారు.కార్యక్రమ నిర్వాహకులు:డా. వీరబోయినీ నాగేశ్వరరావు దక్షిణ రాష్ట్రాల కోఆర్డినేటర్,డా. మాధవ రెడ్డి గౌరవ అధ్యక్షుడు,డా. బండారు నాగేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షుడు, డా. పోగుల కుమారయ్య ప్రధాన కార్యదర్శి,డా. చక్రధర్ ఖజానాదారు,డా. నల్లపాటి తిరుపతి నాయుడు ఉపాధ్యక్షుడు,డా. గుదురు రవి కుమార్ ఉపాధ్యక్షుడు.,డా. భూమి నరసింహ రెడ్డి,డా. గౌరి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి,డా. శ్రీనివాస నాయక్ %-% జిల్లా అధ్యక్షుడు,రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ బృంద సభ్యులతో పాటు, అంకితభావంతో ఉన్న వైద్య నిపుణుల బృందం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమానికి ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకొన్న ఆయుష్ వైద్యులు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల నుంచే కాక తెలంగాణా,కర్ణాటక,కేరళ రాష్ట్రాల నుండి కూడా ఆయుర్వేద ,హోమియో,నచురోపతి, యునాని వైద్యులు, ఆయుష్ విద్యార్థులు ,హాజరౌతున్నారని రాష్ట్రీయ ఆయుష్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు .తెలియచేశారు.డా. వీరబోయినీ నాగేశ్వరరావు,దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్,డా. బండారు నాగేశ్వరరావు,స్టేట్ ప్రెసిడెంట్.డా. పి. కుమారయ్య.స్టేట్. జనరల్ సెక్రటరీ తిరుపతినననననాయుడు స్టేట్ వైస్ ప్రెసిడెంట్.

# ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

**పాల్గొన్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ**



**అనంత పురం ఏప్రిల్ 24 నవ భూమి** :జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో డి.పి.ఆర్.సి సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో మెదటగా జిల్లా పరిషత్ కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలతో నివాళు లు అర్పించారు.అనంతరం డి.పి.ఆర్.సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ సభలో పాల్గొని మెదటగా కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారతీయులకు మౌనం పాటిస్తూ, నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యంగ ప్రతిపత్తి కల్పించిన తర్వాత, ఏప్రిల్ 24వ తేదీన అమలులోనికి రావడం మొదలు నేటి దాకా గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ పంచాయితీలే ప్రజాస్వామ్యానికి హృదయమని నమ్మి, మన మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలను మన ముందు ఉంచారు, 75సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో గ్రామ స్వరాజ్య సాధన దిశగా, గ్రామాలలో ఏ ఒక్కరు పేదవారిగా మిగలకుడదని, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి ఈ మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థలో కీలకమైన గ్రామ స్థాయి వ్యవస్థను బలపరిచే ఆలోచనతో గ్రామా సచివాలయాల వ్యవస్థను మొదలుపెట్టి, ప్రతి శాఖకు చెందిన అధికారులను ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల వద్దకు పాలన అందిస్తూ నిజమైన గ్రామ స్వరాజ్య స్థాపన చేశారని ఆ సచివాలయ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా కొనసాగించాలని తెలియజేస్తూ, ఉమ్మడి జిల్లాల అధికారులకు, ప్రజలకు జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ శు భాకాంక్షలను తెలియజేసారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలలో పంచాయితీ రాజ్ వ్యవస్థలో భాగమై ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు (ఆవులెన్న, వ్యాసాపురం మరియు గన్నేవారిపల్లి పంచాయితీ) సర్పంచులకు మరియు 29 మంది సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి జెడ్.పి.టి.సి., జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య , డి.పి.ఓ కార్యాలయ పరిపాలనాధికారి నాగరాజు సర్పంచులు, పంచాయితీ రాజ్ అనుభంద శాఖల అధికారులు, యం.పి.డి.ఓ లు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వృద్ధుడిని పరామర్శించి పండ్లు పంచిన ఎంఆర్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి** :దెందులూరు మండలం అక్కిరెడ్డి గూడెం గ్రామంలో గత కొత్త కాలం గా మంచం పై ఉన్నటున్న యల్లమిల్లి ప్రసాద్ అనే వృద్ధుని పరామర్శించి పండ్లు పంచి పెడుతున్న ఎంఆర్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగాల శేఖర్ మాదిగ,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు సొంగ సోమయ్య మాదిగ,తనగాల శ్యామ్ బాబు గ్రామ పెద్ద లు కుటుంబ సభ్యులు పాల్గున్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకున్న జిల్లా కలెక్టర్**



**అనంతపురం, ఏప్రిల్ 24 నవభూమి** :స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అందుకున్నారు. గురువారం అమరావతి పరిధిలోని మంగళగిరిలో ఉన్న సీకే కన్వెన్షన్ హాల్ లో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం - 2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అందుకున్నారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు అనంతపురం జిల్లా కలెక్టర్ కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అనంతపురం జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## స్టార్ హొటల్ నిర్మాణానికి ప్రభుత్వ స్థల పరిశీలన





**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి** :శ్రీయుత జిల్లా కలెక్టర్, వారి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో స్టార్ హొటల్స్ నిర్మాణం చేసి అభివృద్ధి చేయుటం కొరకు ప్రభుత్వ భూమిని గుర్తించవలసినదిగా జారీ చేశారు . ఈఆదేశముల మేరకు శ్రీయుత తహశీల్దార్ బత్తుల సుమతి దెందులూరు కొత్తగూడెం గ్రామము నందు ప్రభుత్వ భూమిని పరిశీలించారు.

## రీ సర్వే టీమ్స్‌తో మీటింగ్

**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి** :దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా శ్రీయుత జాయింట్ కలెక్టర్, వారి ఆదేశముల మేరకు రీ సర్వే జరుగుచ్చున గ్రామములైన రామారావుగూడెం, మలకచెర్ల మరియు ముప్పవరం గ్రామములో గల రీ సర్వే టీమ్స్‌తో మీటింగ్ నిర్వహించి టైం లైన్ ప్రకారము పని పూర్తి చేయవలసినదిగా దెందులూరు తాసిల్దార్ మరియు ఎంపీడీవోలు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశములు జారీ చేశారు. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది సర్వేయర్ పాల్గొన్నారు.





## ఏ సమస్యకైనా తక్షణమే పరిష్కారం

**పార్వతీపురం-నవభూమి:** ఏ సమస్యకైనా తక్షణమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. బు?ధవారం మునిసిపాలిటీలోని 11, 12వార్డుల్లో గుడ్‌మార్నింగ్ పార్వ తీపురం కార్యక్రమంలో భాగంగా పర్యటించి, సమ స్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో పారిశుధ్య నిర్వ హణ, తాగునీటిసరఫరాపై పలువురు ఫిర్యాదు చే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునిసి పాలిటీని స్వచ్ఛ సుందర పార్వతీపురంగా తీర్చి దిద్ద డమే లక్ష్యమన్నారు.కులగణన తర్వాతే రిజర్వేషన్ ప్రక్రియ జరగాలిరాష్ట్రంలో ఎస్సీల కులగణన తర్వాతే రిజర్వేషన్ ప్రక్రియ జరగాలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా రెల్లి, వాటి ఉపకులాల సేవా సంఘం కన్వీనర్ జి.డేనియల్ కోరారు. స్థానిక ఇందిరాకాలనీకూడలిలో ఎమ్మెల్యే విజయచంద్రకు వినతిపత్రాన్ని అందజేశారు.పదోన్నతులు కల్పించాలి.గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని జిల్లా వెలేర్ అసిస్టెంట్స్ సంఘం అధ్యక్షురాలు సిరిపురపు పద్మ, సెక్రటరీ కె.విద్యాసాగర్ కోరారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు వినతిపత్రాన్ని ఉద్యోగులు అందజేశారు.



## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన జనసేన కార్యకర్తకు ప్రతీనెల పార్టీ తరఫున 5,000 రూపాయలు

### సాయం అందించనున్న దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు



**దెందులూరు ఏప్రిల్ 24 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం, బత్తెవరం గ్రామానికి చెందిన జనసేన నాయకులు గురజాల వెంకట్ గారు గతనెల రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు, బస్సు ఢీ కొట్టి కాలు మీదుగా వాహనం ఎక్కిన ఘటనలో దురదృష్టవశాత్తూ వారి కాలు పోగొట్టుకోవడం జరిగింది.ప్రస్తుతం ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యి ఇంట్లో విశ్రాంతి పొందుతున్న వెంకట్ ను దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు,కొఠారు లక్ష్మీలు పరామర్శించారు,అధైర్య పడవద్దని తనకు అన్ని విధాలుగా జనసేన పార్టీ మరియు తోటి జనసైనికులు అండంగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ పార్టీ తొలినాళ్లనుండి పార్టీనే నమ్ముకుని,అంటిపెట్టుకుని ఉన్న గురజాల.వెంకట్ లాంటి వారు జనసైనికులందరికీ ఆదర్శమన్నారు,లిఎన్నో ఒత్తిళ్లను తట్టుకుని బత్తెవరం గ్రామంలో జనసేన పార్టీ బలోపేతానికి కారణమైన వెంకట్ కు తమవంతు తక్షణ సాయంగా 25,000? ఆర్థిక సహాయాన్ని అందించి,ఇక నుండి ప్రతీ నెల దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు వ్యక్తిగతంగా ప్రతీనెల 5,000? రూపాయలు ఆర్థిక సాయాన్ని అందిస్తాననిలి,అంతేకాకుండా తనకు స్వయం ఉపాధి కల్పించేదిశగా జనసేన పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. వారితోపాటు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన టీడీపీ కార్యకర్తకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**అనంతపురం ఏప్రిల్ 24 నవభూమి :**కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామానికి చెందిన కీలారి జయరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఆ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మృతి చెందిన జయరాములు భౌతికకాయానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శోక సంద్రంలో ఉన్న జయరాములు కుటుంబాన్ని వారు ఓదార్చారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జయరాములు లేని లోటు ఆ కుటుంబానికి ,టీడీపీ కి తీర్చలేనిదన్నారు. జయరాములు మృతితో ఆ కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం

### సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి :డాక్టర్ ఈ.బి.దేవి

**అనంతపురం ఏప్రిల్ 24 నవభూమి :**ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భమును పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి మలేరియా అంతం మనతోనే అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది , మునిసిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది పరస్పర సహకారంతో ప్రజలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించాలని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే మరియు వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలు చక్కగా జరిగి అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్‌డిపి నోడల్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, ఎన్ హెచ్ ఎం మేనేజర్ కిషోర్,సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఇన్చార్జి మాస్ మీడియా అధికారి త్యాగరాజు, డిప్యూటీ హెచ్‌ఈఓ గంగాధర్, అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, గిరిధర్ రెడ్డి, సూపర్వైజర్లు శ్రీధర్ మూర్తి, నూర్ భాషా,రమేష్ లోకేశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మార్టూరు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

◆ చరిత్రలోనే కనీవిని ఎరుగని అభివృద్ధి ◆ ఇంటింటికి కులాయితో మంచినీరు ◆ ప్రతి గ్రామంలో సమస్యలపై స్పష్టత
◆ మార్టూరులో చెత్త సేకరణకు రిక్షాలు ◆ పంచాయతీలో చెత్తబుట్టల పంపిణీ ◆ వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం













**మార్టూరు, ఏప్రిల్ 24 (నవభూమి)** మార్టూరు పంచాయతీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం మార్టూరు గ్రామపంచాయతీ పరిధిలోని నూతన సులబ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటికి చెత్తబుట్టలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపానన్నారు. కోట్లాది రూపాయల నిధులతో అన్ని రంగాలను అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందన్నారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయల పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారని, దీంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిందన్నారు.రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చంద్రబాబు పనులను ప్రారంభిస్తే ఆ పనులు అన్నిటిని రద్దుచేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన పర్చూరు నియోజకవర్గంలో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నిలిపివేసిన ఘనత వైసిపి దేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మళ్ళీ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిలిచిన అభివృద్ధిని కొనసాగించేందుకు రాష్ట్ర పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారని వెల్లడించారు. నియోజకవర్గానికి ఇటీవల ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా వరాల జల్లు కురిపించారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ త్వరలో అమలవుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై పూర్తి అవగాహన స్పష్టత ఉందన్నారు. రాబోయే ఆ నాలుగేళ్లలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి పనులు అన్నిటిని పూర్తిచేసే బాధ్యత తనదేనన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికి కుళయి ద్వారా సురక్షిత నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మార్టూరు పట్టణంలో ప్రజలకు ఉపయోగపడేలా సులబ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మార్టూరుకు చెందిన శ్రీరామ్ రామయ్య గోవిందమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీరామ్ శేషగిరిరావు మార్టూరులో వాటర్ ప్లాంట్ కు రూ 2 లక్షల విరాళంను ఏలూరి చేతుల మీదుగా అందజేశారు.విద్యార్థులకు అభినందనలు మార్టూరు శ్రీహర్షిని ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు ఇటీవల విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శాలువాతో సత్కరించి అభినందించారు. యాజమాన్యానికి ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని యాజమాన్యానికి సూచించారు. 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించిన జొన్నలగడ్డ భాను ప్రత్యూష ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందించారు. 590 మార్కులు సాధించిన రావుల నీరజ్, 588 మార్కులు సాధించిన కృష్ణ కార్తీక్ ను ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. భవిష్యత్తు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

### పంచాయతీరాజ్ అభివృద్ధికి

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి.ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ పరిధిలోని కొత్త నందాయపాలెం మరియు నల్లమోతు వారి పాలెం గ్రామాలలో జరిగిన ప్రత్యేకమైన గ్రామ సభలలో పాల్గొని పంచాయతీ రాజ్ వ్యవస్త యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్న ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిపాలనా సౌలభ్యం కోసం మన పూర్వీకులు ప్రవేశపెట్టిన పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసుకోవటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. ప్రజారంజక పరిపాలన కొనసాగించిన కొంత మేధావులు పరిపాలనను ప్రజలకు చేరువ చేయటం కోసం కొన్ని సంస్కరణలు తెచ్చారు అని, అలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేసి పంచాయతీ రాజ్ వ్యవస్థను దృఢంగా తయారు చేసిన నాయకులను వారికి సహకరించిన అధికారులను గుర్తించుకోవటం మన బాధ్యత అని తెలియ జేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు మండలాల వ్యవస్థను తీసుకువచ్చి పరిపాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు అని కొనియాడారు. అదేవిధంగా గత ప్రభుత్వం సమయంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పంచాయతీ రాజ్ వ్యవస్థలో పెను మార్పులు తీసుకుని వచ్చి, ప్రజల ముంగిట్లో పరిపాలనను అందించటం కోసం సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టడం అభినందించదగిన విషయం అని కూడా తెలియ జేశారు. 2010 ఏప్రిల్ 24 వ తేదీన స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశ పెట్టిన పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జరుపుకోవటం విశేషం గా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయటం కోసం చేస్తున్న కృషి సంతోష దాయకం అని కొనియాడారు.

గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు మరియు గ్రామస్తులు సమన్వయం చేసుకుంటూ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించి, సభాకార్యక్రమంలో పాల్గొన్న అందరికీ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. కార్యక్రమంలో కొత్త నందాయపాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి, సెక్రెటరీ మురళీ రెడ్డి, నల్లమోతు వారి పాలెం సెక్రెటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేస్తేనే నవ సమాజ స్థాపన



**మాడుగుల ఏప్రిల్ 24 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ వెంకట రాజారాం ఆధ్వర్యం లో పంచాయితీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్బంగా మహాత్మా గాంధీ , అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు , ప్రజాప్రతినిధులు సమన్వయం తో పని చేస్తేనే నవ సమాజ స్థాపన కు వీలు కలిగి ఆశలు నెరవేరుతాయని అన్నారు.ఆనాడు మన్మోహన్ సింగ్, ఈనాడు ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏ ఓ గోపాల్ రావు , పంచాయితీ రాజ్ జే ఈ శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి మండల టాపర్‌ను సత్కరించిన ఎంఈఓ




**మాడుగుల ఏప్రిల్ 24 నవభూమి :**మాడుగుల : ఈ నెల 23 వ తేదీన విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మండలం లోని 584 మార్కులతో టాపర్ గా నిలిచిన వై.జస్వంత్ ను మండల విద్యాశాఖ అధికారి బి.దేవుడమ్మ విద్యాశాఖాధికారి కార్యాలయం లో గురువారం ఘనంగా శాలువాతో సత్కరించారు.జస్వంత్ మండలం లోని వీరనారయణం ప్రభుత్వ పాఠశాలలో చదివి 600 మార్కులకు 584 మార్కులు సాధించి నందుకు జస్వంత్ ను అభినందించారు.అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి.జగన్నాథరావును శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ వినోద్ కుమార్‌కు అభినందనలు తెలిపిన ఎంపీ అంబికా



**అనంతపురం ఏప్రిల్ 24 నవభూమి** స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో అనంతపురం జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడంలి ఎంతో గర్వకారణమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత జిల్లాలో స్వచ్ఛత పట్ల అధికార యంత్రాంగం చూపిన కృషికి, ప్రజల సహకారానికి తార్కాణమని ఎంపీ పేర్కొన్నారు.ఈ గొప్ప విజయానికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ కు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. పరిశుభ్రత, పట్టుదల, ప్రగతికి ప్రతీకగా నిలిచిన ఈ పురస్కారం అనంతపురం పరిపాలనకు ఎంతో గొప్ప గుర్తింపు,"లి అని ఎంపీ పేర్కొన్నారు.గత కొన్ని నెలలుగా ఓడిఎఫ్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో విజయవంతంగా అమలు చేసి, వాటిని మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ జిల్లాల జాబితాలో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు, శ్రీ సత్యసాయి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందిఈ పురస్కారాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం %-% 2025 కార్యక్రమంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ "ఇది అనంతపురం ప్రజలందరికీ గర్వకారణం. ప్రభుత్వం చూపిన చొరవ, జిల్లా యంత్రాంగం చేసిన కృషి, ప్రజల భాగస్వామ్యం కలిసొచ్చిన ఈ విజయం జిల్లాను అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు నడిపిస్తుంది," అని తెలిపారు.

## పది ఫలితాలలో టాపర్స్‌ను అభినందించిన పాఠశాల యాజమాన్యం

### మండల రెండో టాపర్‌గా నిలిచిన మహేష్ కుమార్

### పాఠశాల టాపర్స్‌గా అజయ్ కుమార్, శివ

**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 24 (నవభూమి):**ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన అందిస్తూ విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు విద్యాభివృద్ధికి కృషి చేద్దామని నందవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం తెలిపారు. గురువారము ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 23న ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 165 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా మొత్తం మీద పాఠశాలలో పదవ తరగతిలో 48 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎస్ ఎస్ సి ఫలితాలలో పాఠశాలకు సంబంధించి గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము ఉత్తీర్ణత శాతం కొంత మెరుగ్గా ఉన్నప్పటికిని జి మహేష్ కుమార్ 565 మార్కులతో మండల రెండో టాపర్ గా నిలిచారని, అదేవిధంగా 535 మార్కులతో జె అజయ్ కుమార్, 527 మార్కులతో శివ పాఠశాల టాపర్లుగా నిలిచారన్నారు. మండల, పాఠశాల టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మహేష్ కుమార్, అజయ్ కుమార్, శివ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. అదేవిధంగా విద్యార్థులు ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులందరినీ ప్రధానోపాధ్యాయులు శివరాం అభినందించడం జరిగింది. భవిష్యత్తులో పాఠశాల ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివరాం, ఉపాధ్యాయులు ప్రసాదు, ఎల్లప్ప, బసవరాజు, వెంకటేశ్వర్లు, మద్దయ్య, సత్యన్న, శేఖరప్ప, రామకృష్ణ, ఉమాదేవి, విజయలక్ష్మి సూర్యనారాయణ, సూర్యనారాయణ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్
శుక్రవారం
11,ఏప్రిల్ 2025

## పహల్గాం ఉగ్రదాడి ఘోరం

**విజయనగరం-నవభూమి :** అమాయక పౌరులపై ముష్కరులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని, ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముక్త కంఠంతో నినదించాయి. పహల్గాంలో ఉగ్రదాడిపై ఆందోళన వ్యక్తం చేస్తూ కోట జంక్షన్ నుంచి బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ డీసీసీబీ, మూడులాంతర్లు, పైడిమాంబ ఆలయం, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరీ ఆలయం వరకూ సాగింది. ర్యాలీని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, తూర్పుకాపు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పాలవలస యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేశ్‌వర్మ ప్రారంభించారు. అనంతరం కోట జంక్షన్‌లో మాట్లాడారు. ఇది దారుణమైన సంఘటనగా పేర్కొన్నారు. త్వరలో అమరనాథ్ యాత్ర ప్రారంభంకానున్న నేపథ్యంలో ఉగ్రవాదులు ప్రజలను భయకంపితులు చేయడానికే ఈ విధమైన దాడులకు తెగబడ్డారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, ప్రసాదుల ప్రసాద్, ఆల్తి బంగారుబాబు, బొద్దల నర్సింగరావు, కర్రోతు నర్సింగరావు, గంటా రవి, బీజేపీ నాయకులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, లక్ష్మీనరసింహం, ఇమంది సుధీర్, దళిత సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంఘాల నాయకులు, ఏబీవీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లబ్ధిదారులైన ఎస్టీల గృహ నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా బృందం గురువారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బృందం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించింది. సమాజంలో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న ఎస్టీ కుటుంబాలకు ప్రభుత్వం గూడు కల్పించడం సంతోషదాయకమని కలెక్టర్ చెప్పారు. ఆర్థిక స్తోమత లేక చాలామంది అర్ధాంతరంగా గృహ నిర్మాణాలను నిలిపివేసిన విషయాలను బృందంతో కలెక్టర్ చర్చించారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వం సహాయ అందిస్తున్నప్పటికీ డబ్బులు లేక కొందరు అర్ధాంతరంగా నిర్మాణ పనులను నిలిపివేశారని వివరించారు. అలాంటి నిరుపేదలకు మీ వంతు ప్రోత్సాహం అందించాలని కోరారు. అత్యంత నిరుపేదలైన ఎస్టీల గృహ నిర్మాణాలకు మా సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హాబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా డైరెక్టర్ జస్టిన్ జెబాకుమార్ తెలిపారు. బహుళ జాతి కార్పొరేట్ సంస్థల సహకారంతో ఎస్టీలకు సహాయం చేయాలని మా సంస్థ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఎస్టీ కాలనీలలో గృహ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణంలోని తూర్పు లేఅవుట్‌ను కలెక్టర్ తో పాటు బృందం సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి వై.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి జేసి జాహ్నవి



**మాడుగుల ఏప్రిల్ 24 నవభూమి :** మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని గురువారం అనకాపల్లి జేసి జాహ్నవి దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు అమ్మవారి మెమోంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కె.రమాదేవి , ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాల్గోవ శుక్రవారం ఎస్టీలు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్

**బాపట్ల - నవభూమి :** ఎస్టీలు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ప్రతినెల నాల్గోవ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ సమస్యలు విన్నవించుకోవడానికి ఈ నెల 25వ తేదీన కలెక్టరేట్లో నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కు జిల్లాలోని దివ్యాంగులు, ఎస్టీలు రావచ్చున్నారు. ఈ విషయాన్ని జిల్లాలోని ఎస్టీలు, దివ్యాంగులు గమనించాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉగ్ర దాడిని ఖండించిన కాంగ్రెస్



**మాడుగుల ఏప్రిల్ 24 నవభూమి :** మాడుగుల : కాశ్మీర్ అనతనాగ్ జిల్లాలో తీవ్రవాదులు హిందువులపై దాడి నీ పైశాచికమని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పడాల కొండలరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చనిపోయిన మృతులకు సంతాపం తెలిపి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి చర్యలు క్షమించారనివని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే హిందువులను కాల్చి చంపిన వారిని ఎక్కడున్నా వెతికి పట్టుకొని వారిని కలలో కూడా ఊహించని విధంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు ఏసు రాజు , దేవిద్రాజు , అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**మద్రిపాడు (నవ భూమి) :** చిలకపాడు ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఓ.వి .రాధాకృష్ణమూర్తిని పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,బంధుమిత్రులు,గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి,పాఠశాలల అభివృద్ధికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

# అభివృద్ధి పటంలో కృష్ణాజిల్లాకు మొదటిస్థానం




**మచిలీపట్నం- ఏప్రిల్ 24 నవభూమి :** 2025 కృష్ణాజిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖామంత్రి కృష్ణ జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.జిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్చార్జి మంత్రి గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇన్చార్జి మంత్రి వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, జల వనరుల శాఖ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ తదితర అంశాలపై సమీక్షించారు. ముందుగా పెహల్గాం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో, అన్ని శాఖల్లో ముందంజలో ఉందన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం అన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయమన్నారు. వేసవిలో గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.పంటల బీమా పథకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అధికారులు, సిబ్బంది రైతులకు పంటల బీమాపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వాతావరణం అనుకూలించకపోతే రైతుకు మిగిలేది పంట బీమా మాత్రమేనని వివరించారు. పశు బీమా క్లైములు 95 శాతం పరిష్కరించటంపై హర్షం వ్యక్తం చేశారు. చెరువుల్లోని సిల్ట్ డ్రెయిన్లలోకి వదులుతున్నారని దీంతో పలు సమస్యలు వస్తున్నాయన్నారు. చెరువుల యాజమాన్యాల అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి మరోసారి ఇటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యశాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులకు తెలియపరచకుండా గ్రామ సభలు నిర్వహించటం మంచి పద్ధతి కాదని, ప్రోటోకాల్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అభివృద్ధిలో నెంబర్ వన్ గా కృష్ణ జిల్లా నిలవటంపై మరోసారి అభినందనలు తెలిపారు.రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామం, నియోజకవర్గం, జిల్లా లవారీగా అభివృద్ధి పథంలో పయనింపచేస్తూ, పెరిగే విధంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 11 నెలల కాలంలోనే 12 శాతం కు ముఖ్యమంత్రి తీసుకురాగలిగారన్నారు. ఇదేవిధంగా 15 శాతానికి చేరుకుంటే దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తుంది అన్నారు. అదేవిధంగా మన జిల్లాలో కూడా అభివృద్ధి జరగాలంటే వ్యవసాయం, హార్టికల్చర్, మత్స్యశాఖ ఇలా ప్రతి శాఖ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. అప్పుడే సంపూర్ణ ఫలితాలు సాధించగలం అన్నారు. మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పేదరికం లేని సమాజం కోసం %పా%4 విధానం ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించటం ఇప్పటికే పూర్తి చేశామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో అందించే ఆర్థిక భరోసా ఈనెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విడుదల చేయటం జరుగుతుందన్నారు. కృష్ణా జిల్లాలో 2000 మందికి పైగా ఈ ఆర్థిక సాయాన్ని అందుకోనున్నారని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ ను జూన్ 15 నాటికి పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు ను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసే విధంగా శరవేగంగా పనులు జరుగుతున్నాయి. పాఠశాలలో పున ప్రారంభమయ్యే నాటికి తల్లికి వందనం అమలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమాన ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ వేసవి కాలం సమయంలోనే ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేయాలని ఆ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు.ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నుంచి హనుమాన్ జంక్షన్ వరకు రోడ్ల ఇరువైపులా పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు పలు రకాల పరిశ్రమలు రానున్నాయని, అవి నెలకొల్పుటకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. బుడమేరు నది మరోసారి పొంగి ప్రమాదం సంభవించకుండా గట్లను పటిష్ట పరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. రక్షిత మంచినీటి పథకాల ఫిల్టర్ బెడ్లను శుభ్రం చేసి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. ధాన్యం సేకరించే సమయంలో ఇబ్బందులు ఉన్నాయని పరిష్కార మార్గంగా ప్రతి మిల్లులో డ్రైయర్ ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. యంత్ర సేవలో భాగంగా డ్రైయర్ లను రైతులకు సబ్సిడీపై అందించాలని మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంత రైతాంగం లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కోసం వర్క్ షాప్ లు ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఇకపై జిల్లాలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, సి పి ఓ గణేష్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### నల్లబర్లీ పొగాకుకు మద్దతు ధర ప్రకటించి

## కొనుగోలు చేసి కౌలురైతులను ఆదుకోవాలి

**బాపట్ల - నవభూమి :** నల్లబర్లీ పొగాకుకు క్వింటాలుకు రూ.18 వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసి కౌలురైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను వెంటనే రంగంలోకి దించి కౌలురైతాంగం పండించిన నల్ల బర్లీపొగాకు మొత్తాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పొగాకు మార్కెట్ కు వచ్చి రెండు నెలలు పూర్తవుతున్న పొగాకును కొనుగోలు చేసే కంపెనీలు సిండికేట్ గా మారి టాప్ ఆకును కేవలం క్వింటాలు రూ. 4 నుంచి 5వేలకు, అడుగు ఆకును రూ.2వేలకు అడుగుతున్నారని ఈ ధరల వల్ల ఎకరానికి లక్ష రూపాయలు పైగానే కౌలురైతులు నష్టపోతారని కాబట్టి కంపెనీలను ఒప్పించి గత సంవత్సరంలో చెల్లించిన ధరలకె (క్వింటాలు రూ.18వేలు) కొనుగోలు చేయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,కౌలురైతుల సంఘం నాయకులు రాజుల అబ్రహం తదితరల ప్రతినిధి బృందం బాపట్ల జిల్లాలోని వీరన్నపాలెం, పోతుకట్ల, రమణయ్య పాలెం,ఉప్పుటూరు తదితర గ్రామాల్లో పర్యటించి బర్లీ పొగాకు పండించిన కౌలురైతులు తమ పొగాకు పంటను అమ్ముకోవడంలో ఎదురవుతున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకుంది. వీరన్నపాలెం గ్రామానికి చెందిన ముద్దునాగేశ్వరరావు,నందిగల లోకయ్య, పాలపర్తి సుబ్బారావు, మద్దిరాల విజయకుమార్, తలారి సాలెం ,దాసరి నవీన్, మొద్దు రాంబాబు, రాజుల అబ్రహం తదితర కౌలురైతులు మాట్లాడుతూ ఎకరానికి రూ.1,68,000 వరకు పొగాకు సాగు కోసం పెట్టుబడి పెట్టామని ఇందులో కౌలే రూ.40,000 దాకా ఉందని ఎన్నడూ లేని విధంగా పొగాకు కంపెనీలు ధరలు తగ్గించడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు.ఒక వీరన్నపాలెం లోనే 300 మంది కౌలురైతులు సగటున ప్రతి కౌలురైతు 5 ఎకరాల చొప్పున 1500 ఎకరాలలో బర్లీ పొగాకు పండించామని చెప్పారు. పొగాకు కొనుగోలు చేసేవారు లేక తీవ్రమైన అప్పులు భారాలు మోస్తున్నామని తమ బాధలను వెలబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలుగుర్తింపు కార్డులు ఇవ్వలేదని,నూటికి



మూడు రూపాయలు చొప్పున అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పొగాకు సాగు చేసి నష్టాల్లోకి కూరుకుపోయామన్నారు. ఈ సందర్భంగా పి.జమలయ్య మాట్లాడుతూ ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు పొగాకు సాగు చేశారని సాకుతో ఐటిసి, జిపిఐ,ఆలయన్స్ ,దక్కన్, బొమ్మిడాల తదితర పొగాకు కంపెనీలు వారి ఏజెంట్ల ద్వారా అతి తక్కువ ధరకు కొని రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కంపెనీలన్నీ కలిసి కుమ్మక్కై రైతుల కష్టార్జితాన్ని కాజేస్తున్నరన్నారు. గడిచిన సంవత్సరంలో ఒక క్వింటాలు రూ.15 నుంచి 18 వేలకు కొంటే ఇప్పుడు కేవలం క్వింటాలు రూ.4, 5 వేలకు మాత్రమే అడగటం దారుణమన్నారు. సిగరెట్లు,బీడీ ధరలు తగ్గలేదని కంపెనీల షేర్ల ధరలు ,లాభాలు పెరుగుతూనే ఉన్నాయన్నారు. ఒకవైపు అధిక లాభాలు గడుస్తున్న బహుళజాతి పొగాకు కంపెనీలు మరోవైపు కౌలురైతులకు అన్యాయం చేయడం దుర్మార్గమన్నారు. మే 5వ తేదీన నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కార్యాలయానికి రాయబారం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పొగాకు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ కంపెనీలు నల్ల బర్లీ పొగాకును వెంటనే కొనుగోలు ప్రారంభించాలని, కనీసం గత సంవత్సరం చెల్లించిన ధరల మేరకు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, పొగాకు బోర్డు పరిధిలోకి బర్లీ పొగాకును చేర్చాలని, కంపెనీలు గత సంవత్సరం ఇచ్చిన రేటు ఇవ్వని పక్షంలో ప్రభుత్వం సంస్థల చేత బర్లీ ఉగాకును కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## టెన్త్ ఉత్తీర్ణత 82.12%

**తాడేపల్లిగూడెం-నవభూమి :** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ప్రభుత్వ పాఠశాలలు గణనీయమైన ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాలో 21,539 మంది పరీక్షలు రాయగా 17,695 మంది పాసయ్యారు. ఉత్తీర్ణతా శాతం 82.15. బాలురు 10,924 మందికి 8,612 (78.84 శాతం) మంది ఉత్తీర్ణులు కాగా, బాలికలు 10,615 మందికి 9,083 (85.57 శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఫస్ట్ క్లాస్‌లో 14,174, సెకండ్ క్లాస్‌లో 2,340, థర్డ్ క్లాస్‌లో 1,181 మంది ఉన్నారు. జిల్లాలో గతం కంటే ఈ ఏడాది విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. గతేడాది 81.82 శాతం మంది పాస్ కాగా ఈసారి ఆ ఉత్తీర్ణత శాతం 82.15 శాతానికి పెరిగింది. గతంలో రాష్ట్రంలో 23వ స్థానంలో నిలవగా ఇప్పుడు ఏడు స్థానాలు పైకి ఎగబాకి 16వ ర్యాంకు సాధించింది. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించి టాప్ 10 మంది బాలికలే ఎక్కువ మంది ఉన్నారు. జిల్లాలో ప్రథమ స్థానంలో నరసాపురం ఎంజేపీఏపీబి సీడబ్ల్యు ప్రభుత్వ రెసిడెన్స్ స్కూల్ విద్యార్థిని రవి అశ్విని 592 మార్కులు సాధించి జిల్లా టాప్‌గా నిలిచి సత్తా చాటింది. ఆమెతోపాటు టాప్‌టెన్‌లో 8 మంది బాలికలే కావడం గమనార్హం. ఇదిలా ఉంటే జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలుగా నాలుగు ఉండగా 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 1,485 మంది ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 12,610 మంది విద్యార్థులకు గాను 9,090 మంది పాస్ కాగా, వారిలో ఉత్తీర్ణత 72.09 శాతంగా నిలిచారు. ప్రైవేటు పాఠశాలల్లో 8929 మంది పరీక్షలు రాయగా 8,605 మంది ఉత్తీర్ణతలో 96.37 ఉత్తీర్ణత సాధించారు.రీ వెరిఫికేషన్ కోసం.. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఏదైనా అనుమానాలు ఉన్న విద్యార్థులు పరీక్ష పత్రాల రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఈ నెల 24 నుంచి మే ఒకటో తేదీ మధ్యాహ్నం 11 గంటల వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో నారాయణ తెలిపారు. రీకౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.500, రీ వెరిఫికేషన్‌కు సబ్జెక్టుకు రూ.1000 సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఫీజు చెల్లించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ మున్సిపల్ జిల్లా పరిషత్ ఆన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఉత్తీర్ణత కాని విద్యార్థుల నుంచి సప్లిమెంటరీ పరీక్షల కోసం ఫీజులు కట్టించుకునేందుకు ఏప్రిల్ 24 నుంచి 30 వరకు అవకాశం ఉందని డీఈవో తెలిపారు. అపరాధ రుసుం రూ.50 అదనంగా మే 1 నుంచి 18 వరకు పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయా ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# పది పరీక్షల్లో 77.24 శాతం ఉత్తీర్ణత

**ఏలూరు-నవభూమి :** పది పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో జిల్లా స్థానం మెరుగుపడినా ఉత్తీర్ణతా శాతం గత ఏడాది కంటె తగ్గింది. మెరుగైన ఫలితాలకోసం అన్ని ప్రభుత్వ హైస్కూళ్లలో పండుగ రోజులు, సెలవు దినాలు సహా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. తుది ఫలితాల్లో ఆశించిన ఉత్తీర్ణత దక్కలేదు. ఈ ఫలితాలు 'నిజంగా కష్టపడి చదివి' పరీక్షలు రాసిన విద్యార్థులవని ఒక విద్యాధికారి విశ్లేషించగా, ప్రాథమిక స్థాయి నుంచి పునాది లేకుండా ఒకేసారి టెన్త్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు ఆశించడం సరికాదని మరో విద్యాధికారి అభిప్రాయ పడ్డారు. బాగా చదివేవారిని విభజించి వారికి పాఠ్యాంశాల బోధన కొనసాగిస్తూనే, వెనుకబడిన విద్యార్థులకు తొలి మూడు నెలల కాలంలో చదవడం, రాయడం వంటి బేసిక్స్‌పై తర్ఫీదు నిచ్చిన అనంతరమే పూర్తిస్థాయిలో బోధించడం ద్వారా మంచి ఫలితాలను తీసుకురావచ్చని సుదీర్ఘ అనుభవం ఉన్న మరో విద్యాధికారి పేర్కొన్నారు.'ఓపెన్' టెన్త్‌లో వైఫల్యం దూరవిద్య పరీక్షల నిర్వహణలో జిల్లాలో కఠినతరమైన తనిఖీల ప్రభావంతో అభ్యాసకులు పొరుగు జిల్లాలకు వెళ్లిపోతున్న విషయం విదితమే. ఈ ఏడాది ఓపెన్ స్కూల్స్ టెన్త్ పరీక్షలకు జిల్లాలో 746మంది విద్యార్థులు హాజరుకాగా కేవలం 92మంది (12.33శాతం)మాత్రమే ఉత్తీర్ణత సాధిం చారు. పరీక్షల్లో 'ఓపెన్ బుక్' పద్ధతిని నిరోధిస్తుండడమే జిల్లాలో ఉత్తీర్ణత భారీగా తగ్గిపోడానికి కారణమని ఓ విద్యాధి కారి కుండబద్దలుకొట్టారు. ఇక దూరవిద్య ఇంటర్మీడియట్ పరీక్షలకు 955 మంది విద్యార్థులు హాజరుకాగా 366మంది (38.32శాతం) ఉత్తీర్ణులయ్యారు. వచ్చేనెల 19 నుంచి జరిగే దూరవిద్య సప్లిమెంటరీ పరీక్షలకు టెన్త్ విద్యార్థులు సబ్జెక్టు ఒక్కింటికి రూ.100చొప్పున, ఇంటర్ విద్యార్థులు సబ్జెక్టు ఒక్కిం టికి రూ.150చొప్పున ఈ నెల 26నుంచి మే 5వ తేదీవరకు ఏపీ ఆన్‌లైన్‌ద్వారా చెల్లించాలని డీఈవో సూచించారు.వెనుకబడిన జడ్పీ ఉన్నత పాఠశాలలు పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో సంఖ్యాపరంగా జిల్లాలోని 179 జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 10,161మంది హాజరుకాగా, వీరిలో



6612మంది (65.07శాతం) ఉత్తీర్ణుల య్యారు.178 ప్రైవేటు అన్‌ఎయిడెడ్ హైస్కూళ్ల నుంచి మొత్తం 8405 మంది బాలబాలికలు హాజరుకాగా 7974మంది (94.87 శాతం) విజయం సాధించి జిల్లాలో టాప్‌స్థానంలో నిలిచారు. ఇక పరీక్షలకు వందల సంఖ్యలోనే విద్యార్థులు హాజరైన ఎయి డెడ్ పాఠశాలల నుంచి 572 మందికి 379 మంది, ఏపీ రెసిడెన్షియల్ 238 మందికి 236, బీసీ వెల్ఫేర్ 40 మందికి 38, ప్రభుత్వ హైస్కూల్స్‌లో 518 మందికి 290, కేజీబీవీ 107 మందికి 104, మునిసిపల్ పాఠశాలల నుంచి 761మందికి 481, సోషల్‌వెల్ఫేర్ 621 మందికి 557, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 618 మందికి 427, ట్రైబల్‌వెల్ఫేర్ ఆశ్రం గురుకులాల్లో 324 మందికి 176మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణులలో అత్యధికంగా ఫస్ట్ డివిజన్‌లో 7169మంది ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల నుంచి ఉండగా, తదుపరి స్థానంలో 3925మందితో జడ్పీ హైస్కూళ్లు ఉన్నాయి. ఏలూరులోని పాఠశాలల్లో జిల్లాలోనే అత్యధికంగా 838 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు.వివిధ సబ్జెక్టుల్లో ఫెయిల్యూర్స్..పది పరీక్షలు రాసిన విద్యార్థులు 5091 మంది ఉండగా, అత్యధికంగా 3549 మంది జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచే ఉండడం గమనార్హం. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి ఫెయిలైన మొత్తం బాలబాలికల్లో తెలుగు సబ్జెక్టులో 1328 మంది, హిందీ 626, ఇంగ్లీషు 2221, గణితం 3734, సైన్స్ 3225, సోషల్ స్టడీస్ 2945 మంది ఉన్నారు.

## గ్రీన్‌గార్డు నియామకంపై విచారణ

**గరుగుబిల్లి-నవభూమి :** మండలంలోని శివ్వాం పం చాయతీకి సంబంధించి గ్రీన్ గార్డు నియామకంపై బుధవారం విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన పల్ల కృష్ణమూర్తినాయుడు కలెక్టర్‌కు గ్రీన్‌గార్డు విషయంపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కలెక్టర్ పార్వతీపురం డీఎల్‌పీవో ఎం.నాగభూషణరావును విచారణ అధికారిగా నియమించారు. శివ్వాం పరిధిలో రెండేళ్లుగా గ్రీన్‌గార్డు నియమించలేదని, గతంలో విధులు నిర్వహించిన వ్యక్తి విధులు నిర్వ హించకుండాఉన్నారని, గ్రీన్‌గార్డుగా ఉంటూ మరో ఉద్యోగం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకే వ్యక్తి రెండు విధులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కాగా గ్రామస్థాయిలో పూర్తిస్థాయిలో సమాచారం సేకరిం చామని డీఎల్‌పీవో తెలిపారు. వాస్తవాలను పరిశీలించి చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. అలాగే శివ్వాం పంచాయతీకి సంబంధించి పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలిస్తామని, రికార్డుల్లో తప్పి దాలు, దిద్దుబాట్లు నెలకొంటే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. కార్య క్రమంలో సర్పంచ్ రాయల పోలయ్య, కార్యదర్శులు బి.అప్పారావు, ఎన్.రవి కుమార్ పాల్గొన్నారు.



# 'పది'లో ప్రతిభ చాటారు



**ఒంగోలు-నవభూమి:** జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 29,386 మంది హాజరు కాగా 25,103 మంది పాసయ్యారు. 85.43 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత సగటున 81.14శాతం కాగా, జిల్లా విద్యార్థులు 4.29శాతం అధికంగా పాసయ్యారు. రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచారు. ఫలితాల్లో బాలికలు భళా అనిపించారు. వారు 87.02శాతం మంది ఉత్తీర్ణులు కాగా బాలురు 3.20శాతం తక్కువగా 83.87శాతం మంది పాసయ్యారు. బాలికలు 14,506 మంది పరీక్షకు హాజరుకాగా 12,623 మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రంలో సగటున బాలికలు 84.09శాతం మంది ఉత్తీర్ణులు కాగా జిల్లా బాలికలు 3శాతం మంది అదనంగా సాధించారు. బాలురు 14,880 మంది పరీక్షకు హాజరు కాగా 12,480 మంది పాసై 83.87శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో బాలుర ఉత్తీర్ణత సగటు 78.35శాతం కాగా జిల్లాలో 5.5శాతం మంది అధికంగా పాసయ్యారు.మార్కుల సాధనలో మేటి జిల్లా విద్యార్థులు మార్కుల సాధనలోను మేటిగా నిలిచారు. 21,661 మంది ప్రథమ శ్రేణిలో, 2,520 మంది ద్వితీయ శ్రేణిలో పాసయ్యారు. కేవలం 872 మంది మాత్రమే తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ప్రథమశ్రేణి ఉత్తీర్ణతలో విశాఖ జిల్లా విద్యార్థులు రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలవగా మన జిల్లా విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి మెరిశారు.

## శ్రీ చైతన్య విద్యార్థులలో అభినందించిన వేగేశన



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణం భీమవరం లోని శ్రీ చైతన్య పాఠశాల మొదటి బ్రాంచ్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో బాపట్ల పట్టణ స్థాయిలో అత్యధికంగా 600కు గాను 596 మార్కులతో ప్రణస్య , 595 మార్కులతో భువన కీర్తి, 594 మార్కులతో తనుజ నిలిచారు ఈ సందర్భంగా ఈ ముగ్గురిని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తమ నివాసంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా వీరి విజయానికి పునాదులని వారిని అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి ఫలితాల్లో బాపట్ల భీమా వారి పాలెంలోని శ్రీ చైతన్య పాఠశాల పేరు తమకు వినితమేనని ఆయన పాఠశాలే యాజమాన్యం ఉపాధ్యాయుల కృషి అనిరివచనీయమని మెచ్చుకున్నారు.ముందు రోజుల్లో కూడా మంచి మార్కులతో పాటు బాపట్ల పట్టణ క్యాతిని చాటేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెనాలి జోన్ కోఆర్డినేటర్ గోపిచంద్, డీన్ రవికుమార్, సి బ్యాచ్ ఇన్చార్జి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు భద్రత శక్తి యాప్










**బాపట్ల - నవభూమి :** శక్తి యాప్ వినియోగించడం వలన మహిళలకు మరింత భద్రత చేకూరుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. శక్తి యాప్ యొక్క ఉపయోగాలు, అందులో నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, వినియోగించు విధానం తదితర అంశాల గురించి మహిళలకు, విద్యార్థినిలకు విస్తృత అవగాహన కల్పించాలని శక్తి బృందాలను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని శక్తి బృందాలు వారి పరిధిలోని కళాశాలలు, కోచింగ్ సెంటర్స్, వ్యాపార సముదాయాలు, మాల్స్, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో మహిళలకు విధ్యార్ధినులకు శక్తి యాప్ గురించి వివరించి వారి మొబైల్ లలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకొనే విధంగా విస్తృత అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లలో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఉమెన్ హెల్ప్ డెస్క్", పోలీస్ స్టేషన్లకు వచ్చి తమ సమస్యలను చెప్పుకోవడానికి ఇబ్బందిగా భావించే మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి "సఖి వన్ స్టాప్ సెంటర్" సేవల వినియోగం గురించి, అత్యవసర పరిస్థితులలో బాలబాలికలకు సంబంధించిన సమస్యలకు 1098, మహిళలకు సంబందించిన సమస్యలకు 181, పోలీస్ శాఖను సంప్రదించేందుకు 100/112, సైబర్ నేరాలకు గురైతే సంప్రదించవలసిన 1930, మత్తు పదార్ధాలకు సంబంధించిన సమాచారం అందించాడనికి 1972 హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి శక్తి బృందాలు అవగాహన కల్పించాయి.

## సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 24 (నవభూమి న్యూస్ ):**సైబర్ క్రైమ్ నేరాలపై గ్రామస్తులు విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నందవరం ఎస్ఐ ఎం కేశవ అన్నారు.నందవరం మండలం ముగతి గ్రామంలో గ్రామ పెద్దలకు గ్రామస్తులకు విద్యార్థులకు గురువారం రాత్రి పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నందవరం మండలం ఎస్ఐ ఎం కేశవ్ మాట్లాడుతూ మొబైల్ ఓటీపీ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయా జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికాలను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలు కు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు సౌండ్ బాక్సును తొలగించాలి. డ్రైవింగ్ లైసెన్సు బండి ఇన్సూరెన్స్ కలిగి అలాగే ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించి దివ్య చక్రవాహనాలను నడపాలని లేదంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే వారి తల్లిదండ్రుల పురోహితులపై బాల్య వివాహాలు నిరోధక చట్టం ప్రకారంగా కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆ కిరాతకులను వదలం



**ఒంగోలు-నవభూమి:** గత వైసీపీ ప్రభుత్వంలో హత్యా రాజకీయాలతో రాష్ట్రం వణికిపోయిందని, తమ ప్రభుత్వంలో ఆ తరహా చర్యలను సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రకాశం జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరిని కిరాతకంగా హత్య చేసిన వారిని వదిలిపెట్టబోమని, హంతకులు భూమిలో దాక్కున్నా పట్టుకుని శిక్షించి తీరుతామని అన్నారు. మంగళవారం రాత్రి ఒంగోలులో జరిగిన వీరయ్య చౌదరి దారుణ హత్యోదంతంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య స్వగ్రామమైన అమ్మనబ్రోలుకు బుధవారం చంద్రబాబు వెళ్లి, ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. మృతుడి భార్య, కుమారుడు, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హత్యకు సంబంధించిన విషయాలను పోలీస్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో పాటు జిల్లాకు చెందిన ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కోసం వీరయ్యచౌదరి అహర్నిశలు పనిచేశారన్నారు. గత ఎన్నికలలో సంతనూతలపాడు, చీరాల నియోజకవర్గాలలో టీడీపీ గెలుపునకు విశేష కృషిచేసిన వీరయ్య హత్యకు గురికావడం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనను హత్య చేసిన తీరు చూస్తుంటే రాష్ట్రంలో ఇలాంటి క్రూరులు ఉన్నారా అని బాధ వేస్తోందన్నారు.కూటమి ప్రభుత్వంలో ఇలాంటి హత్యా రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో హెలికాప్టర్‌లో ప్రకాశం జిల్లాకు వచ్చారు. చదలవాడ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుంచి కాన్వాయ్‌లో అమ్మనబ్రోలు వెళ్లారు. ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ప్రాథమికంగా హత్యకు సంబంధించిన అంశాలను బస్సులో సీఎంకు వివరించారు. మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, జిల్లా నాయకులను కూడా సీఎం వాకబు చేశారు.అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులుమంగళవారం రాత్రి ఒంగోలులో హత్యకు గురైన వీరయ్యచౌదరి మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. బుధవారం 12 గంటల ప్రాంతంలో పోస్టుమార్టం నిర్వహించి ఆయన స్వగ్రామమైన అమ్మనబ్రోలు తరలించారు. మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎన్ విజయకుమార్, దామచర్ల జనార్దన్, అశోక్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు ఆస్పత్రికి వచ్చారు. తొలుత ఎంపీ మాగుంట కార్యాలయంలో వారు భేటీ అయి వీరయ్య హత్య, తదనంతర పరిణామాలపై చర్చించారు. బుధవారం జరగాల్సిన డీఆర్సీ సమావేశాన్ని రద్దు చేసుకొని అమ్మనబ్రోలు వెళ్లి వీరయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో వేలాది మంది టీడీపీ శ్రేణులు, అభిమానులు పాల్గొని వీడ్కోలు పలికారు.

**అన్ని కోణాల్లో విచారణ:** హెూం మంత్రి అనితవీరయ్యచౌదరి హత్య కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఆయనకు చెందిన బియ్యం, లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై దృష్టిపెట్టారు. ఆ కోణంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వైసీపీకి చెందిన రౌడీషీటర్, రేషన్ బియ్యం మాఫియా డాన్‌గా పేరొందిన హతుడి బద్ధ వ్యతిరేకిని కూడా అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బెంగళూరు, రామాయపట్నం తదితర ప్రాంతాల్లో వీరయ్యకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీల అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వీరయ్య హత్యను టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రికే హెూంమంత్రి అనిత ఒంగోలు వచ్చి బుధవారం సాయంత్రం వరకు ఉండి దర్యాప్తును సమీక్షించారు. దీంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. వీరయ్య రాజకీయ నాయకుడు అయినప్పటికీ వ్యాపార రంగంలో కూడా బాగా రాణించారు. ఈ నేపథ్యంలో అమ్మనబ్రోలులో వ్యతిరేకులుగా ఉన్న వారిని కూడా వివిధ కోణాల్లో పోలీసులు విచారించారు. నాగులుప్పలపాడు మండలంలో రాజకీయంగా వీరయ్యకు వ్యతిరేకంగా ఉన్న, వైసీపీకి చెందిన ఒక రౌడీషీటర్‌పై పోలీసులకు అనుమానాలు వ్యక్తమయ్యాయి. మంగళవారం రాత్రి నుంచి అతని కోసం గాలించగా, బుధవారం మధ్యాహ్నం పోలీసులకు అందుబాటులోకి వచ్చినట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే అండదండలతో రేషన్ బియ్యం మాఫియా డాన్‌గా ఉన్నారు. విదేశీ మద్యం అక్రమంగా తెప్పించి వ్యాపారం చేయడంలోనూ కీలకపాత్ర పోషించారు.పొన్నూరులో ముగ్గురు అదుపులోకి టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్యకేసులో ప్రకాశం జిల్లా పోలీసులు ముగ్గురు అనుమానితులను గుంటూరు జిల్లా పొన్నూరులో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరయ్య హంతకులను కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన కొద్ది సేపటికే వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రాంతానికి చెందిన గోపి, అమీర్, అశోక్ అనే ముగ్గురు యువకులను ఒంగోలు తరలించినట్లు తెలుస్తోంది. ఈ అనుమానితులు స్వయంగా హత్యలో పాల్గొన్నారా? లేక హత్య కేసు నిందితులకు సహకరించారా? అనే ఊహాగానాలు చెలరేగుతున్నాయి. వీరయ్య హత్య రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియా నేపథ్యంలో జరిగిందనే అనుమానాలున్న నేపథ్యంలో పొన్నూరు రేషన్ మాఫియా పేరు మరోమారు చర్చనీయాంశమైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పొన్నూరు పట్టణానికి చెందిన అంజి బర్ణబాసు అనే రేషన్ బియ్యం వ్యాపారి హత్య అప్పట్లో సంచలనంగా మారింది. ఈ హత్య కేసులో వైసీపీకి చెందిన కీలక నాయకులు ఉన్నారని హతుడి కుటుంబసభ్యులు ఆరోపించారు. కాగా చేబ్రోలు అర్బన్ పోలీసులు కూడా మరో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో ఓ వ్యక్తి బర్ణబాసు హత్య కేసులో నిందితుడు కాగా, మరో వ్యక్తి చింటూ అని సమాచారం.



### కృష్ణా జలాల పునఃపంపిణీపై..

# కేంద్ర గెజిట్‌ను రద్దు చేయండి

**అమరావతి-నవభూమి:** తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకానికి బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు కేంద్రం జారీ చేసిన నూతన అదనపు మార్గదర్శకాలు (టెర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్-టీవోఆర్) సరికాదని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956లోని సెక్షన్-3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీ చేపడితే తనకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తంచేసింది. సదరు టీవోఆర్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరింది. నదీ పరివాహక ప్రాంతం, ప్రస్తుత నీటివాడకం లెక్కల ఆధారంగానే గతంలో నీటి కేటాయింపులు చేశారని, ఇప్పుడు పునఃపంపకాల కోసం ట్రైబ్యునల్‌కు విధివిధానాలు ఖరారు చేయడం వల్ల తమకు అన్యాయం జరుగుతుందని తెలిపింది. ఈ మేరకు ఏపీ దాఖలుచేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఆంధ్ర తరఫున సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా వాదనలు వినిపించారు. కేంద్ర నిర్ణయం ఆమోదయోగ్యం కాదని, నదీ జలవివాద చట్టం ప్రకారం బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్‌కు ఇలా అదనపు అంశాలు పరిశీలించే అధికారం లేదని తెలిపారు. విభజన చట్టం ప్రకారం నీటి కేటాయింపులకు రక్షణ ఉందని, ఇప్పటికే సెక్షన్ 89ఏ, బీ కింద ట్రైబ్యునల్ తెలుగు రాష్ట్రాల మధ్య నీటిని ప్రాజెక్టుల వారీ కేటాయింపులపై పరిశీలిస్తుండగా.. కొత్త నియమ నిబంధనలు చేర్చడం తగదన్నారు.ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య కృష్ణా జలాల పంపిణీలో భాగంగా ఉమ్మడి రాష్ట్రానికి గతంలో 811 టీఎంసీలు కేటాయించారని గుర్తుచేశారు. విభజన తర్వాత ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని.. వెల్లడించారు. ఇప్పుడు వీటిని మళ్లీ మొదటి నుంచి పరిశీలించేలా విధివిధానాల ఖరారు తగదని, దీనివల్ల ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టాన్ని పార్లమెంటు ఆమోదించిందని.. దీనిని సవరించే అధికారం, హక్కు కేంద్రానికి లేవన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీలకు బచావత్ ట్రైబ్యునల్ 2013లోనే ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరుపుతూ



తీర్పు ఇచ్చినా.. న్యాయపరమైన వివాదాల కారణంగా అమల్లోకి రాలేదని.. ఈ తరుణంలో రెండు తెలుగు రాష్ట్రాల నడుమ నీటి పంపకాలపై రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89కు భిన్నంగా కేంద్రం ఏకపక్షంగా కొత్త టీవోఆర్ విడుదల చేసిందని తెలిపారు. కోర్టు సమయం ముగియడంతో తదుపరి వాదనలు గురువారం వింటామని.. సమయం సరిపోదనుకుంటే ఇంకో రోజు కూడా వింటామని ధర్మాసనం స్పష్టం చేసింది. గురువారం సమగ్ర సమాచారం ఇస్తామని గుప్తా తెలిపారు.పూర్వాపరాలివీ..: రాష్ట్ర విభజన జరిగాక కృష్ణా జలాల పంపకాలపై కొత్త ట్రైబ్యునల్ వేయాలని తెలంగాణ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2023లో 2 రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్ ఢిల్లీలో అప్పటి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిసినప్పుడు కూడా.. కొత్త ట్రైబ్యునల్ వేయాలని తెలంగాణ కోరింది. అయితే సుప్రీంకోర్టులో కేసును ఉపసంహరించుకోవాలని షెకావత్ సూచించడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం కేసు వాపస్ తీసుకుంది. దరిమిలా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 అక్టోబరు 6న కేంద్రం కొత్త టీవోఆర్‌తో గెజిట్ విడుదల చేసింది. అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం-1956లోని సెక్షన్ 3 ప్రకారం పునఃపంపిణీని పరిశీలించాలని ట్రైబ్యునల్‌కు సూచించింది. దీనిని ఏపీ సవాల్ చేసింది.

### అడిగి మరీ చంపారంటే

# ఎంతటి దారుణం.. ఉగ్రదాడిపై పవన్





**నెల్లూరు-నవభూమి:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు.వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. రేపు (శుక్రవారం) వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

## సర్పంచ్, పూర్వ పంచాయతీ కార్యదర్శిపై క్రిమినల్ కేసులు

**అద్దంకి-నవభూమి:** ఎంజీఎన్ఆర్ఈజీఎస నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అద్దంకి మండలం చినకొత్తపల్లి సర్పంచ్ గుజ్జుల మల్లిక, అప్పటి పంచాయతీ కార్యదర్శి కె. ఈశ్వరరెడ్డిపై ఉచ్చు బిగిచింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చినకొత్తపల్లి పంచాయతీ పరిధిలో సుమారు రూ.40లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణ పనులు జరిగాయి. ఇందుకు సంబంధించి మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.15,74,283 విలువైన మెటీరియల్‌ను టీడీపీ నేత మానం మురళీమోహన్‌దాస సమకూర్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు విడుదల కాగా, ఆ మొత్తాన్ని మురళీమోహన్‌దాసకు కాకుండా పంచాయతీ సర్పంచ్ మల్లిక సోదరుడు అయిన చంద్రగిరి వీరారెడ్డికి చెల్లించేందుకు బ్యాంక్ నుంచి పంచాయతీ సర్పంచ్, అప్పటి పంచాయతీ కార్యదర్శి (ప్రస్తుతం సంతమాగులూరు మండలం పాతమాగులూరు పంచాయతీ కార్యదర్శి) డబ్బులు డ్రా చేశారు. ఈ నేపథ్యంలో మానం మురళీమోహన్‌దాస అప్పటి నుంచి పోరాటం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మరలా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు కదలి విచారణ చేపట్టారు. వివిధ స్థాయిలలో జరిగిన విచారణ లో నిబంధనలకు విరుద్ధంగా బ్యాంక్ నుంచి డబ్బులు డ్రా చేసి చంద్రగిరి వీరారెడ్డికి చెల్లించినట్లు నిర్ధారణ అయింది. ఇప్పటికే సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయగా, పునరుద్ధరించాలని సర్పంచ్ మల్లిక కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసుకోగా నిరాకరించారు.వారం రోజుల్లో అపరాధ వడ్డీతో చెల్లించాలని ఆదేశాలు క్రిమినల్ కేసు నమోదుకు చర్యలు మెటీరియల్ కాంపోనెంట్ కింద చెల్లించాల్సిన రూ.15,74,283తో పాటు అపరాధ వడ్డీతో సహా వారంరోజులలో పంచాయతీ ఖాతాకు జమచేయాలని కలెక్టర్ వెంటమురళి ఉత్తర్వులు ఇచ్చినట్లు ఎంపీడీవో శింగయ్య తెలిపారు.

## ఇసుక కష్టాలు తీర్చేలా

**ఏలూరు-నవభూమి:** జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు భవన నిర్మాణాలకు వేసవి, వర్షా కాలాల్లో ఇసుకను అందుబాటులో ఉంచేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. పోలవరం మండ లంలో పట్టిసీమ డీసిల్టేషన్ పాయింట్ నుంచి గతంలో నిలిపివేసిన ప్రాంతం నుంచే మళ్లీ ఇసుకను బోట్స్‌మెన్ సొసైటీల ద్వారా వెలికితీతకు జిల్లా యంత్రాంగం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గోదావరిలో నీటి ప్రవాహం తగ్గు ముఖం పట్టినందున పట్టిసీమ పాయింట్ నుంచి రెండు, మూడు రోజుల్లో ఇసుక వెలికితీత చేపట్టాలని జిల్లా ఇసుక కమిటీ నిర్ణయం తీసుకుంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా పర్యటనలో భాగంగా ప్రతీ నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు ఇసుకను నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు అడుగులు వేస్తున్నారు. పట్టిసీమ నుంచి బోట్స్‌మెన్ సోసైటీల ద్వారా పడవలపై ఇసుకను ఒడ్డుకు తేనున్నారు. జిల్లాలో డీసిల్టేషన్ పాయింట్ నుంచి 30 వేల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాలకు యంత్రాంగం పర్యావరణ అనుమతులను సాధించగా, ఫిబ్రవరి 23 నాటికి 1799 మెట్రిక్ టన్నులను వెలికి తీశారు. ఇప్పుడు మిగిలిన బ్యాలెన్స్ నిల్వలు 28,201 మెట్రిక్ టన్నులను ఇసుకను ప్రజా అవసరాలకు వినియోగించనున్నారు. ఇక్కడ ఒక మెట్రిక్ టన్ను ఇసుక ధరను రూ.229 జిల్లా కమిటీ నిర్దేశించింది. ఇక్కడ తీసిన ఇసుక రెండు నెలల అవసరాలకు సరి పోతుందని అంచనా. దీంతో పాటు గూటాల %-%1 పాయింట్ నుంచి మరో 15వేల మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాలకు యంత్రాంగం అనుమతులు పొందినట్లు జిల్లా గనులశాఖ డీడీ రవికుమార్ తెలిపారు. మొత్తం మీద 43,201 మెట్రిక్ టన్నుల ఇసుక జిల్లా అవసరాలకు అందుబాటులోకి రానుంది.

